manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 214 | శుక్రవారం | 31.01.2025



## ఉత్తమ సేవలకు గుర్తింపు

- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

- వివరాలు 3, 4లో

## రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతాం

- చేర్యాల మహాధర్నాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



చేర్యాల అంటే పోరాటాల గడ్డ.. ఈ గడ్డ స్ఫూర్తితో రెవెన్యూ డివిజన్ సాధిస్తామని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం చేర్యాలలో రెవెన్యూ డివిజన్ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

- మన చౌరాస్తా, చేర్యాల

3 లో

## స్టేషన్‌ఘన్‌పూర్‌లో రాక్షస పాలన



- బీఆర్ఎస్ కార్యకర్తలకు కడియం బెదిరింపులు
- అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తుండు
- ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు
- ప్రజలే తగిన గుణపాఠం చెబుతరు
- మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య


2 లో

## డీఈవోపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నేతల ఫిర్యాదు

2 లో

General News



# స్టేషన్‌ఘన్‌పూర్‌లో రాక్షస పాలన

- బీఆర్ఎస్ కార్యకర్తలకు కడియం బెదిరింపులు
- అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తుండు
- ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు
- ప్రజలే తగిన గుణపాఠం చెబుతరు
- మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తూ అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని, నియోజకవర్గంలో కడియం రాక్షస పాలన కొనసాగిస్తున్నాడని మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. గురువారం జిల్లాలోని యశ్వంతాపూర్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో రాజయ్య విలేకరులతో మాట్లాడారు. కడియం శ్రీహరి గతంలో టీడీపీ హయాంలో మంత్రిగా ఉండి అప్రజాస్వామిక పాలన కొనసాగించాడని, ఎన్‌కౌంటర్లతో ఎంతో మందిని పొట్టన పెట్టుకున్నాడని ఆరోపించారు. నాటి అప్రజాస్వామిక పాలనను ఇప్పుడు మళ్లీ కొనసాగిస్తున్నాడన్నారు. సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమపడి కడియంను గెలిపిస్తే.. నమ్మిన వారిని నయవంచన చేసి పార్టీ మారడం సిగ్గు చేటన్నారు. ఊసరవెల్లి రంగులు మార్చిన విధంగా కడియం పార్టీలు మార్చాడని ఆయన చరిత్రను గుర్తు చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన వెంటనే బీఆర్ఎస్ లీడర్లపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.

## ప్రశిస్తే కేసులే..

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ వెళ్లిన కడియంను రాజీమానా చేయాలని డిమాండ్ చేసిన వారిని, అభివృద్ధిపై ప్రశ్నించిన వారిపై ఆయన తన అనుచరణ గణంతో అక్రమ కేసులు పెట్టిస్తున్నాడని తాటికొండ ఆరోపించారు. అలా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ కోఆర్డినేటర్ కేసీరెడ్డి మనోహర్‌రెడ్డిపై కేసు పెట్టించి అరెస్టు చేయించాడన్నారు. నియోజకవర్గంలో ఆరుగురిపై కేసులు పెట్టించి కడియం రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. కడియం ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి కూడా 'ఉరికిచ్చి కొడుతా.., గుడ్లు పీకేస్తా.., లాగులో తొండలు తొడుగుతా.., వీపు విమానం మోత మోగిస్తా..' అంటూ నోటికి వచ్చిన మాటలు మాట్లాడుతున్నాడని, ఒక సీఎంకు ఇంటి భాషా విధానం ఉండడం సిగ్గు చేటన్నారు.

## ఇది 420 ప్రభుత్వం..

ఎన్నికల ముందు అములుకు నోచుకుని 400 పైగా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోని వచ్చి 420 రోజులైందిని, కానీ అందులో ఒక్కటి కూడా సరిగా అమలు చేయడంలేదని రాజయ్య విమర్శించారు. అందుకే నేడు గాంధీ వర్ధంతిని సందర్భంగా బీఆర్ఎస్ నేతలంతా ఈ 420 సర్కారుపై వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు.

## టింగు టింగు లేదు.. బొంగు లేదు..!

జనవరి 26న నాలుగు పథకాలు ఇస్తామని, అర్ధరాత్రి నుంచి రైతు భరోసా డబ్బులు పడతాయని, రైతుల ఫోన్లు 'టింగ్ టింగ్' మంటాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాడని.. కానీ ఇప్పటి వరకు 'టింగ్ టింగ్ లేదు.. బొంగు లేదు..' అని తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌ను విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే కోతలు, ఎగవేతల ప్రభుత్వం అన్నారు. ఉమ్మడి వరంగల్ జల్లాకు ఇప్పటి వరకు రూ.89 కోట్ల బకాయిలు ఉన్నట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ తమ వైఫల్యాలను గుర్తించే స్థానిక సంస్థ ఎన్నికలను వాయిదా వేసుకోవాలని కుట్ర చేస్తోందన్నారు. స్థానిక ఎన్నికలు వస్తే జనం కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెడతారని రాజయ్య అన్నారు. సమావేశంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ జడ్పీటీసీ మారపాక రవి, నాయకులు చౌదరపల్లి శేఖర్, రావుల తిరుమల్‌రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్‌జేయూ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన ఉప్పలంచి నరేందర్, బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్‌ను మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య సన్మానించారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసిన ఆయన ఇరువురిని శాలవాలతో సత్కరించారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్ల సంపత్, నాయకులు చౌదరపల్లి శేఖర్, సునీత తదితరులు ఉన్నారు.** - మన చౌరాస్తా, జనగామ



# ఉద్యోగుల సంక్షేమమే ధేయ్యం

- **మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్**

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమ ధేయ్యం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగుల భద్రత కోసం, ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ 4 డీఏలు , ఒక పీఆర్సీ తదితర సమస్యలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఆర్టీసీ ఉద్యోగులకు సమస్యలపై స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఉచిత బస్ కార్యక్రమం, అనేక పెండింగ్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వ తరపున తాము కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్, జనగామ డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగం, వేమన్న, దుర్గయ్య, శంకరయ్య, హన్మకొండ డిపో గౌరవాధ్యక్షుడు బనుక సిద్దిరాజ్ యాదవ్, నరేందర్, శివ, శీను , మహింధర్, రాజేష్, ప్రకాష్, రాజు ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసీ బీసీ ఉద్యోగ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ రిజ్వాన్ బాషాకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ గత రెండు నెలలు కింద దేవరుప్పుల మండలంలోని బాలయేసు స్కూల్ పై ఫిర్యాదు చేస్తే కనీసం విచారణ కూడా జరపకుండా బాలాయేసు స్కూల్ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని అన్నారు. బాలయేసు పాఠశాల విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. అనుభవం లేని డ్రైవర్లతో బస్సులను నడుపుతుందని డీటీఓకు కూడా ఫిర్యాదు ఇచ్చామని, ఆయన విచారణ జరపకుండా తన ఇష్టానసారంగా విచారణ జరిపి అవగాహన కల్పించామని చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల రెండు నెలల కింద పేద విద్యార్థి బస్సు కింద పడి చనిపోతే రాజకీయ నాయకుల అండదండలతో రాజీ కుదిర్చారని అన్నారు. స్కూల్ లో అనేక సమస్యలు ఉన్న కూడా జిల్లా విద్యశాఖాధికారులను మచ్చిగ చేసుకుని బడిని నడిపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుమ, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

Local News



# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసలు

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈవో మాధురీ షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాల అమలుకు ఎంతగానో కృషి చేసిన జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభలను విజయవంతం చేసిన మండల ప్రత్యేక అధికారులకు, వారి బృందాలకు, రెవెన్యూ విభాగం, ఎంపీడీవో, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, విద్యుత్, వైద్యారోగ్య, విద్య, ఎక్సైజ్, ఇలా వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులందరికీ ఉత్తమ ఉద్యోగ ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకుముందు టీఎన్జీవోస్, పశు సంవర్ధక ఫోరం, వ్యవసాయ శాఖ వారి డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, ఇతర వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# రెవెన్యూ డివిజన్ సాధిస్తాం..

- **ఐక్యం పోరాటాలకు సిద్ధం కావాలి**
- **ఒక్క జీవో ఇస్తే చాలు రెవెన్యూ డివిజన్ వస్తది**
- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల, మన చౌరాస్తా :** ఈ గడ్డ స్ఫూర్తితో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధిస్తామని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాలలో రెవెన్యూ డివిజన్ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ కూడలి వద్దకు నిర్వహించిన ర్యాలీలో అఖిలపక్ష నాయకులతో కలిసి పల్లా పాల్గొన్నారు. అనంతరం జేఏసీ చైర్మన్ వాకులాభరణం నరసయ్య పంతులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాధర్నాలో పల్లా మాట్లాడారు. 'ఒకప్పుడు చేర్యాల నియోజకవర్గ కేంద్రంగా విరాజిల్లింది. ఆనాడు నిజాం పరిపాలనలో దీనికి ఒక ప్రత్యేకత ఉంది. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఈ ప్రాంతం సంపాదించుకుంది. ఈ ప్రాంతం కవులు కళాకారులకు నిలయం, నకాషీ కళకు దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది చేర్యాల. రెవిన్యూ డివిజన్ కావడానికి అన్నీ హంగులు ఉన్న ఈ ప్రాంతాన్ని వెంటనే రెవిన్యూ డివిజన్ చేయాలి..' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని రెవిన్యూ సంబంధించిన సమస్యలకు సిద్దిపేటకు, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలకు గజ్వేల్ డివిజన్ కు, పోలీస్ ఎలక్ట్రిసిటీ సమస్యలకు హుస్నాబాద్ కు వెళ్లాల్సి వస్తుంది. ఇప్పటికే అన్ని కార్యాలయాలు ఉన్నాయి, దాని సంబంధించిన ఇంటిగ్రేడ్ కార్యాలయం కూడా ఉంది . కొద్ది మంది ఉద్యోగులను ఇచ్చినట్లయితే అన్ని పనులు ఇక్కడే జరుగుతాయి. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి పెట్టి రెవిన్యూ డివిజన్ ప్రకటించాలని ఎమ్మెల్యే కోరారు. రెవిన్యూ డివిజన్ సాధించేంతవరకు అఖిలపక్ష పార్టీలతో కలిసి పని చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు. టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని అర్హతలు, హంగులు ఉన్న చేర్యాలను వెంటనే రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నెలల్లోనే రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని జనగామ సభలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిపోయిన రెవిన్యూ డివిజన్ ఊసే లేదని అన్నారు. రెవిన్యూ డివిజన్ సాధించేవరకు ఈ ఉద్యమాన్ని ఆపేదిలేదన్నారు. జేఏసీలో ఉన్న అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధించేంతవరకు మా పోరాటం ఆగదని భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి డివిజన్ సాధించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్, టీడీపీ, వివిధ ప్రజా సంఘాలకు చెందిన చేర్యాల, మద్దూరు, దూళిమిట్ట కొమరవెల్లి మండలాల ముఖ్య నాయకులు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆముదాల మల్లారెడ్డి, బూరుగు సురేష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.వి.ఎన్ రెడ్డి, ఒగ్గు రాజు, నాచగోని పద్మ, సుంకరి మల్లేశం, జల్లి మల్లేశం, ఉల్లంపల్లి కరుణాకర్, అంకుగారి శ్రీధర్ రెడ్డి, పత్తి వెంకట్ రెడ్డి, మంగోల్ చంటి పాల్గొన్నారు.



# గాంధీ మార్గం అనుసరించాలి

- **రిటైర్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎం నాగరాని అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రజా వైద్యుడు, రిటైర్ కల్నల్ డా. మాచర్ల భిక్షపతి, ఆర్య వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మహాత్మా గాంధీ శాంతి, అహింసలతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, కఠోర దీక్ష, సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. కార్యక్రమంలో హెర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, సాగర్, నరేష్, ప్రవీణ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల ఎస్సై నిరేష్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనల గురించి స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా నీరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు తెలుసుకోవాలని, రోడ్డు ప్రమాదల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ వాడకం, హెల్మెట్ వాడకం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం, త్రిబుల్ రైడింగ్ వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకున న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**జనగామ. మన చౌరాస్తా :** ప్రజలందరికీ న్యాయం చేయడమే ప్రజాపాలన లక్ష్యమని ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్ అన్నారు. కొన్ని రోజుల కింద గణేష్ వాడలోని 25వ వార్డులో ఒక ఇంటి మీద ఫొటో దిగి ఇందిరమ్మ ఇల్లు అప్లై చేసుకున్న లబ్ధిదారుల మీద ఇంటి ఓనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందిచిన వారు అధికారితో కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి విషయం తెలుసుకున్నారు. లబ్ధిదారులు, అధికారులకు మద్య మిస్ కమ్యూనికేషన్ వల్ల ఈ తప్పు జరిగిందన్నారు. ఇందులో అధికారులుది కానీ ప్రభుత్వానిది కానీ ఎలాంటి తప్పు లేదని లబ్ధిదారులు వివరించారు. ఈ విషయంపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పు తోవ పట్టించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు అందకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.



# హైదరాబాద్ దద్దరిల్లాలి

- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్**




**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగల గుండె చప్పుడును వినిపించేందుకు రాజధాని గడ్డ మీద రణభేరిని మోగించెందుకు లక్షల డప్పులై మోగుదాం, ఆమోతల చప్పుడుకు హైద్రాబాద్ దద్దరిల్లాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉద్యమ సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలో మేమే మొదట అమలు చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అమలు చేయడంలో స్వార్థపరుల కుట్రలకు తలొగ్గి నిర్లక్ష్యం వహిస్తుందని, దీని వలన మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు, భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సైతం విభేదించడం, తమకున్న పలుకుబడితో వర్గీకరణను అమలు కాకుండా కుట్రలు చేయడం అంటే సత్యాన్ని, సామాజిక న్యాయాన్ని సమాధి చేయడమే అవుతుందని మండిపడ్డారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగలు రోడ్ ఎక్కే పరిస్థితి రాదని గ్రహించామని, కానీ కొంతమంది స్వార్థపరులు కల్పిస్తున్న అడ్డంకుల వల్లనే నేడు మాదిగలు రోడ్ ఎక్కే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అంతిమ పోరాటం కొనసాగిస్తున్నామని, న్యాయం కోసం ఈ పోరాటానికి సంఘీభావంగా అన్ని వర్గాల ప్రజలు మదిగలతో కలిసి ఉద్యమించాలని అన్నారు.

ఫిబ్రవరి 01న జనగామకు మందకృష్ణ మాదిగ గారు విచ్చేస్తున్నారని, ఎస్సి వర్గీకరణ అమలు కోసం నిర్వహించే వేయి గొంతులు లక్షల డప్పుల దండోరా సంస్కృతిక మహాప్రదర్శన విజయవంతం కోసం జనగామలో సన్నాహక సభ జరుగుతుందని, ఈ సభకు మాదిగలు, ఉప కులాల ప్రజలు, సామాజిక న్యాయాన్ని కోరుకునే సబ్బండ వర్గాలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఫిబ్రవరి 7 వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన హైదరాబాదులో జరగబోతుందని, దాని జయప్రద్రానికి సంకకు డప్పు వేసుకొని తరలి రావాలని, ఎస్సి వర్గీకరణను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న జనగామ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వేలాదిగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు అల్వాల నర్సింగ రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి పాకాల కుమార స్వామి, ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు అల్వాల విజయ్ మాదిగ, అధికార ప్రతినిధి గందమల్లా ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు కర్రె ప్రశాంత్, భవాండ్లపల్లి తరుణ్ ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అల్వాల నిఖిల్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గందమల్ల నాగరాజు, రాగిశెట్టి లక్ష్మణ్, భవాండ్లపల్లి పార్శ్వారములు, కొల్లూరి సాయిలు, బవాండ్ల పల్లి తరుణ్ , కర్రె విజయ్, గుడ్ల మల్లేష్, మాచర్ల విష్ణు కర్రె అజయ్ పాల్గొన్నారు

# జాతిపితకు ఘన నివాళులు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా పోరాడి, యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహాత్ముడు గాంధీ అన్నారు. ఆయన చూపిన అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మా చారి, యూత్ కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు హరీశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాఠశాలు వాటర్ ప్యూరిఫైర్, ప్రింటర్ బహుకరణ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రాథమికోన్నత పాఠశాల బండనాగారం విద్యార్థుల అవసర నిమిత్తం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.హేమారాణి, కొండల్ రెడ్డి దంపతులు రూ.35 వేలు విలువ గల మంచి నీటి శుద్ధి యంత్రం (వాటర్ ప్యూరిఫైయర్), ప్రింటర్‌ను పాఠశాలకు బహూకరించారు. వారికి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కట్కూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె చంద్రశేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇజ్జగిరి బాలలక్ష్మి, సీఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.






'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812